www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025

5

వైఎస్ఆర్

నేడే జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కడప

శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డాక్టర్ సి. యామిని, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు వినియోగించుకుని సత్వర న్యాయం పొందాలని కోరారు. జిల్లావ్యాప్తంగా 29 బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కడప లో 7, ప్రొద్దుటూరులో 4, రాజంపేట లో 3, రాయచోటి లో 4, బద్వేల్ లో 2, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు, రైల్వే కోడూరులలో ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేశామన్నారు. పూర్తి సమాచారం కోసం 08562- 258622, 244622లలో సంప్రదించాలన్నారు.

మందకొడిగా ధాన్యం సేకరణ

- ప్రభుత్వ గిట్టుబాటు ధర పుట్టి రూ.14,300

- వ్యాపారులు నిర్ణయించిన ధర రూ.12 వేలలోపే

వరి ధాన్యం అమ్మకాలు చేపడుతున్న రైతులు

ప్రజాశక్తి -చాపాడు

ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన వరి ధాన్యాన్ని అమ్ముకునేందుకు నానా అవస్థలు పడాల్సి వస్తుంది. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి పంట అధిక వర్షాల తాకిడికి నేలకొరిగింది. ఈ ఏడాది వరి పంట దిగుబడి కూడా ఆశాజనకంగా ఉంది. చాపాడు మండల పరిధిలో ఏడాదిలో అత్యధికంగా 18 వేల ఎకరాలలో వరి పంట సాగైంది. ఎకరాకు 30 నుంచి 35 బస్తాల వరకు దిగుబడి వచ్చింది. ధరలు మాత్రం నామమాత్రంగా ఉండడంతో రైతులకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. ఎనిమిది బస్తాల ధాన్యం నిలువ రూ.11 వేలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో ధాన్యాన్ని అమ్మేందుకు రైతులు వెనుకడుగు వేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గ్రేడ్ -ఎ రకం రూ.14300 కొనుగోలు చేస్తున్నారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో చాపాడు, అన్నవరం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ క్రాప్‌లో నమోదు చేసుకున్న రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కొనుగోలు కేంద్రంలో తేమశాతం 17లోపు ఉన్న వరి ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేస్తున్నారు. చెడిపోయినా , మొలకెత్తిన, పురుగు తొలిచిన దాన్యం నాలుగు శాతం మించకుండా ఉన్న వాటిని కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రైతులకు ఇది మంచి అవకాశం అయినప్పటికీ పూర్తి స్థాయిలో కొనుగోలు జరగడం లేదని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులు శాంపిల్ ధాన్యాన్ని అందజేసి తేమశాతం 17 లోపు ఉంటే వాటిని అనుమతి పొందిన మిల్లర్లు కొనుగోలు చేయాలి. 10 రోజులుగా 900 క్వింటాల్ ధాన్యాన్ని మాత్రమే సేకరణ కేంద్రం ద్వారా కొనుగోలు చేపట్టారు.

తేమ శాతం పరీక్షిస్తున్న సిబ్బంది

రైతులు ధాన్యాన్ని బాగా ఆరబెట్టి 14 శాతానికి చేరిన తర్వాత తీసుకు వస్తున్నప్పటికీ కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్నారు. ధాన్యం సేకరించిన 48 గంటల్లోపు రైతు ఖాతాల్లో నగదు జమవుతుందని తెలిపారు. అధికారులు ఆన్‌లైన్ పేరుతో ఆలస్యం చేయడం వల్ల ఇప్పటికీ ఒక్క రైతుకు కూడా నగదు జమ కాలేదు. మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. దళారులు చూస్తే తక్కువ ధరలకు అడుగుతున్నారని కొనుగోలు కేంద్రం ద్వారా సేకరణ ఆలస్యమవుతుందని రైతులు వాపోతున్నారు. డిసిఎంఎస్ సిబ్బందిని వరి ధాన్యం కొనుగోలులో ఆలస్యం ఎందుకు జరుగుతుందని రైతులు ప్రశ్నిస్తే మిల్లర్లు ఆలస్యం చేస్తున్నారని సమాధానం ఇస్తున్నారు. వివరాలను నమోదు చేసుకున్నప్పటికీ లారీలను పంపడం లేదని పేర్కొంటున్నారు. ప్రయివేట్ ఏజెన్సీలకు ధాన్యం సేకరణ రవాణా బాధ్యత ఇవ్వడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంలో సేకరణ వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

ధాన్యం సేకరణకు ఆలస్యం అవుతోంది

నాలుగు రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రం వద్ద సిబ్బందిని సంప్రదించినప్పటికీ ఆలస్యం చేస్తున్నారు. 5 ఎకరాల్లో వరి పంట సాగు చేపట్టాం. దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం అమ్మకం చేసేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. సాయంత్రం సమయాల్లో గాలులు వీస్తుండడంతో వర్షం వస్తుందనే భయం పుట్టుకుంది. ధాన్యం తడిస్తే తిరిగి నష్టపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలి.

- ప్రభాకర్, రాజువారిపేట, చాపాడు మండలం.

ఐదు రోజులైనా నగదు జమ కాలేదు

ఐదు రోజుల కిందట వరి ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రం ద్వారా 100 బస్తాలు విక్రయించాను. ఇంతవరకు నగదు జమ కాలేదు. స్థానిక అధికారులను అడిగితే సివిల్ సప్లయి అధికారులు ఆన్‌లైన్ చేయడంలో ఆలస్యం చేస్తున్నారని సమాధానమిస్తున్నారు. మిల్లర్లు సరిగా స్పందించడం లేదు. ఐదు రోజులు దాటినా నగదు జమ కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలి.

- వెంకట రమణారెడ్డి, రైతు, చియ్యపాడు.

కదంతొక్కిన అంగన్వాడీలు

- సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అంగన్వాడి వర్కర్లు అండ్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించి, వేతనాలు పెంచాలని సిఐటియు, సిఐటియుసి అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున అంగన్వాడీలు గర్జించారు. శుక్రవారం అంగన్వాడీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు మనోహర్, నాగసుబ్బారెడ్డి, అంగన్వాడీ సంఘాల ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, మంజుల, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఆర్ లక్ష్మిదేవి మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడీ కార్మికులు అనేక రకాల కష్టాలు, బాధలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం దాటినప్పటికీ జీతాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక విస్మరించడం బాధాకరమని తెలిపారు. ఏరు దాటక మునుపు ఎటి మల్లన్న, ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న చందాన ఈ పాలకులు ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రాటిట్యూ అమలు చేయాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. యాప్‌ల పేరుతో మానసికంగా వేధింపులకు గురి చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. అడిగితే, పోరాడితే, ప్రశ్నిస్తే పరిష్కరిస్తారు, లేకుంటే పట్టించుకోకపోవడం బాధాకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమని చెప్పారు. రాజకీయంగా వేధింపులు ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న అంగన్వాడీ ఉద్యోగుల పైన రాజకీయ నాయకులు వేధింపులు చేయడం సరైందని కాదని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. పోపు సామాన్లు, బిల్లులు, పెండింగ్‌లో ఉన్న బాడుగలు రావడం లేదన్నారు. కొత్త భవనాలు నిర్మించాలని తెలిపారు. ఇవన్నీ పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాసులు రెడ్డి, నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు నాయకులు విజయ్, ఉదయ్, నాగేంద్ర, సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యం, జిల్లా కమిటీ సభ్యులు సాల్మను, విజయకుమార్, చంటి, సుబ్బలక్ష్మి, ధనలక్ష్మి, విజయ, సలీమా, నాగలక్ష్మి, సావిత్రి అంగన్వాడి నాయకులు వరలక్ష్మి, స్వప్న, లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారి అంజలీదేవి, సుబ్బలక్ష్మి, జ్యోతి, విజయ్ కుమారి, సత్యవతి, ప్రభావతి, కుసుమ, ఉమా, సావిత్రి, వేంపల్లి సావిత్రి, మమత, శ్రీలత, వసుంధర, లక్ష్మి, కళావతి, సుబ్బలక్ష్మి, జ్యోతి, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బాదుల్లా, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్. సుబ్బమ్మ, అంగన్వాడి నాయకులు వనిజ, ఇందిరా, అరుణ, విజయ, లావణ్య, జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల సెక్టర్ లీడర్లు, నాయకత్వం, వర్కర్స్, హెల్పర్స్, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు, యూనియన్ నాయకులు

విద్యార్థులు మత్తుకు బానిసలు కాకుండా

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : యుటిఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీరాజా

ప్రజాశక్తి- కడప అర్బన్

విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా మారి జీవితాలను బలిచేసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో గంజాయిని విక్రయించే వారి పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం యుటిఎఫ్ భవన్‌లో పెండ్లి మర్రి మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలలో గంజాయి అమ్మకాలు లేకుండా నియంత్రించడంతో పాటు, విద్యార్థులకు గంజాయి వల్ల ఏర్పడే పరిణామాలను వివరిస్తూ పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. చాక్లెట్, టాబ్లెట్, సిగరెట్, కూల్ డ్రింక్ రూపంలో గంజాయి అమ్మకాలు సాగడాన్ని ప్రభుత్వం తీవ్రంగా ప్రకటించాలని పేర్కొన్నారు. బావిభారత పౌరులు గంజాయికి బలికాకుండా, గంజాయి విక్రయిదారులపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. గంజాయికి గురి అవుతున్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి మంచి పౌరులుగా మారడానికి ఉపాధ్యాయులు కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శి సి.వి.రమణ, నాయకులు సుబ్బారావు, సూర్య కుమార్, సుబ్రహ్మణ్యం, చెన్నయ్య, ప్రకాష్ బాబు, శేషగిరిరావు, గోపీనాథ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు

పులివెందుల టౌన్ : బోధనేతర కార్యక్రమాల పేరుతో నిరంతరం ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పులివెందులలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధించాల్సిన ఉపాధ్యాయులను రోజుకో స్కీమ్ పేరుతో ఒత్తిడి తీసుకువస్తూ ఆదివారాలు, రెండవ శనివారాలు, పండుగ సెలవులలో పని చేయించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. 10వ తరగతి ఉత్తీర్ణత 100 శాతం పేరుతో రోజూ సాయంత్రం పరీక్ష నిర్వహించి మార్కులు అప్లోడ్ చేయాలని ఒత్తిడి చేయడం ద్వారా మానసిక వేధింపులకు గురి చేయడం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మండల కేంద్రాలలో నిరసన ర్యాలీలు చేపట్టడంతోపాటు డిసెంబర్ 18 న జిల్లా కేంద్రాలలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించినట్లు వారు తెలిపారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ రమణ

వినియోగదారులు సంతృప్తి పొందేలా సేవలు

ప్రజాశక్తి - కడప

పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల సంతృప్తిని పెంచే విధంగా సేవలపై దృష్టి పెట్టాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్. రమణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కడప విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన అధికారులకు ప్రధానంగా సూచనలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు నమోదైన వెంటనే సంబంధిత అధికారి వినియోగదారుని సంప్రదించాలన్నారు. వినియోగదారుని సమస్యను శ్రద్ధగా విని, సాధ్యమైనంత వరకు స్థానిక స్థాయిలో సమస్యను పరిష్కరించడానికి గరిష్ట ప్రయత్నం చేయాలన్నారు. వినియోగదారుల సంతృప్తి, సేవా నాణ్యతనే ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రధాన లక్ష్యం అని స్పష్టంగా తెలియజేశారు. అధికారులు పారదర్శకత, బాధ్యత, విశ్వసనీయతతో వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఇ ఆదేశించారు. సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు హరి సేవ్య నాయక్, మధుసూదన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

కడప నగరంలో మేయర్‌కు వ్యతిరేకంగా వెలసిన ఫ్లెక్సీ

వైసిపిలో భగ్గుమన్న విభేదాలు

- కొత్త మేయర్‌కు తొలిరోజే వ్యతిరేకంగా ఫ్లెక్సీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరపాలక సంస్థ మేయర్‌గా ఎన్నికైన పాకా సురేష్‌కు తొలిరోజే చేదు అనుభవం ఎదురైంది. మేయర్‌కు వ్యతిరేకంగా శుక్రవారం కడప నగరంలోని అనేక సర్కిల్‌లో కొందరు వ్యక్తులు వ్యతిరేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కలకలం రేపారు. ఫ్లెక్సీలలో మేయర్ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'మన కడపకు ఇదేం కర్మ సిగ్గు సిగ్గు అంటూ' ఫ్లెక్సీలలో రాతలు ఉన్నాయి. ప్రస్తుతం నగరంలో ఈ విషయంపై జోరుగా చర్చించుకుంటున్నారు. తన సొంత ఇంటి పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి గండి కొట్టారంటూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కార్పొరేటర్‌గా ఉండి రూ.1.26 లక్షలు ఇంటి పన్ను చెల్లించకుండా ఎగనామం పెట్టారని ఫ్లెక్సీలలో పెద్ద పెద్ద అక్షరాలతో ముద్రించారు. అయితే ఈ ఫ్లెక్సీల పై మేయర్ అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. అసలు ఫ్లెక్సీలు మేయర్ పాక సురేష్‌పై వ్యతిరేకంగా ఎవరు, ఎందుకు ఏర్పాటు చేశారని ఆయన అనుచరులు ఆరా తీస్తున్నారు.

నా ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఫ్లెక్సీలు

- మేయర్ పాకా సురేష్

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న పాకా సురేష్

సాధారణ వ్యక్తి నుంచి మేయర్‌గా ఎన్నికైన తన ఎదుగుదలను చూసి ఓర్వలేక నగరంలో వ్యతిరేక పోస్టర్లు వేసి వారి ఆక్రోశాన్ని ఈ రూపంలో వెళ్లగక్కారని మేయర్ పాకా సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు చేయడం సహజమని, వ్యక్తిగత హననానికి పాల్పడడం సరికాదని హితవుపలికారు. మేయర్ పదవి మూడు నెలల కాలం వరకే ఉంటుందని, తరువాత ఎన్నికలు వస్తాయని అంతవరకు తనకు సహకరించాలని కోరారు. మాజీ మేయర్ సురేష్ బాబు టెక్నికల్ కారణాలతో పదవి నుంచి తొలగిపోయారని పేర్కొన్నారు. దీంతో ఎన్నిక అనివార్యమైందని తెలిపారు. వైసిపి కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, టిటిడి మాజీ సభ్యులు మా సీమ బాబు కార్పొరేటర్లతో చర్చించి తనను మేయర్ అభ్యర్థిగా ఎన్నిక చేశారని చెప్పారు. సమర్థవంతంగా పనిచేయగలడనే విశ్వాసంతో తనను ఎన్నిక చేశారని పేర్కొన్నారు. వ్యక్తిగత ఆరోపణలు ఫ్లెక్సీల రూపంలో కాకుండా, సలహాలు ఇవ్వాలని కోరారు. మొదటిసారి ఫ్లెక్సీ వేయడంతో స్పందించాలని, భవిష్యత్తులో ఇలాంటి వాటిపై ఇక స్పందించనని స్పష్టం చేశారు. తన తల్లి పేరుతో లక్షకు పైగా కార్పొరేషన్‌కు పన్ను కట్టాల్సిన విషయం వాస్తవమని పేర్కొన్నారు. ఈ పన్ను కట్టకపోవడానికి కారణం అధికారుల తీరని తెలిపారు. ఏపీడీ సర్వే పేరుతో 20వేల మందికి పన్ను ఒక్కసారిగా పెంచేశారని చెప్పారు. ఈ పెంచిన పన్ను ఎవరు కట్టవద్దని కార్పొరేటర్లుగా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశామని పేర్కొన్నారు. పన్ను కట్టలేదని నోటీసులు ఇవ్వడంతో వాటికి సమాధానం కూడా ఇచ్చామని తెలిపారు. కోర్టులో 112 పిటిషన్లు ఉన్నాయని చెప్పారు. ప్రజలపై విపరీతమైన పన్నులు వేశారనే దానిపై తాను పోరాటం చేశానని పేర్కొన్నారు. దీంతో ఏడిపి సర్వే ఆపివేశామని అధికారులు చెప్పారని తెలిపారు. బడా నాయకుల నుంచి దాదాపు రూ. 6 కోట్లు కార్పొరేషన్‌కు పన్నుల రూపంలో రావాల్సి ఉందని చెప్పారు. దీనిపై మేయర్‌గా తాను రివ్యూ చేస్తానని పేర్కొన్నారు. ఫ్లెక్సీల విషయంలో బిసిసంఘాలు పోరాటాలు చేస్తాయని చెప్పారు. ఊరు పేరు లేకుండా ఫ్లెక్సీలు వేస్తే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

కొనసాగుతున్న టెట్ పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పరీక్షలు జిల్లా వ్యాప్తంగా నిర్దేశించిన కేంద్రాలలో కొనసాగుతూ ఉన్నాయి. శుక్రవారం ఉదయం ఐదు కేంద్రాలలో 710 మంది అభ్యర్థులకు గాను 664 మంది హాజరయ్యారు. 46 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మూడు కేంద్రాలలో 710 మంది అభ్యర్థులకు గాను 685 మంది హాజరయ్యారు. 25 మంది గౌర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను డిఇఒ షంషుద్దీన్ పర్యవేక్షించారు.

కడప నగర శివారులో దారుణ హత్య

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ జైల్ వద్ద ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన వల్లెపు వెంకటయ్య(27) అనే వ్యక్తిని కాలనీ ఎదురుగా ఉన్న నిర్మానుష ప్రాంతంలో దారుణంగా హత్య చేసి చంపారు. సమాచారం తెలుసుకున్న రిమ్స్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకుని మృతి దేహాన్ని పరిశీలించారు. రక్తపు మడుగులో పడి ఉన్న స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బంధువులను, స్నేహితులను, విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

కడప మేయర్ పాకా సురేష్‌కు సత్కారం

కడప అర్బన్: కడప నూతన మేయర్‌గా ఎన్నికైన పాకా సురేష్‌ను తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం కడప నగర శాఖ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శాలువా,పూలమాలలు వేసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నగరశాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కళ్యా సుధాకర్,పల్లా నరసింహారావు, గౌరవ అధ్యక్షులు గోవిందు నాగరాజు పల్లా బాల చౌడన్న, సుంకర రామచంద్రుడు, దొండ్ల వెంకటరమణ, మాట్లాడుతూ చేనేత సామాజిక వర్గానికి చెందిన పాకా సురేష్ మేయం గా ఎన్నిక కావడం యావత్ చేనేత సామాజిక వర్గానికి దక్కిన ఘనత అని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కోశాధికారి బేకూరి సుదర్శన్, కార్యనిర్వాహక కార్యదర్శి వల్లా మురళీ కృష్ణయ్య, ఉపాధ్యక్షులు చౌడం సూరిబాబు, మోతుకూరి సుబ్బరాయుడు, బేకూరి పుష్పాంగద, బండి కృష్ణయ్య, బొలిశెట్టి వెంకటస్వామి, వెలిగండ్ల సుబ్బరాయుడు, ఉమ్మడిశెట్టి సురేంద్ర పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతో మెరుగైన సేవలు : డిఐజి

ప్రజాశక్తి -ప్రొద్దుటూరు : పెరుగుతున్న ఆధునిక సాంకేతిక వల్ల ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందుతాయని డిఐజి కోయ ప్రవీణ్ అన్నారు. స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌ళక్ష శుక్రవారం దాత సి.ఎం. సురేష్ నాయుడు సహకారంతో 123 కెమెరాలు వీడియో వాల్ తదితర పరికరాలు సమకూర్చారు. వీటిని ప్రారంభించి అనంతరం డిఐజి ప్రసంగించారు. ప్రొద్దుటూరు లాంటి ప్రముఖ వాణిజ్య కేంద్రంలో త్వరితగతిన నేరాలను అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. సురేష్ నాయుడు లాంటి సహృదయల సహకారం ఉపయోగకరం అన్నారు. కార్యక్రమంలో ఎస్పి నచికేత్ విశ్వనాథ్, డిఎస్పి భావన, సిఐలు, పోలీసులు పాల్గొన్నారు.

జోయా లుక్స్ బ్రిల్లియన్స్ డైమండ్ జ్యువెలరీ ప్రదర్శన

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆభరణాలను ఆవిష్కరిస్తున్న ఎఎస్పి

ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్ ఈ నెల 12 నుంచి 28 వరకు కడపలోని తన ఐకానిక్ షోరూమ్‌లో నిర్వహిస్తూ ఉందని చైర్మన్ డాక్టర్ జోయా లుక్కాస్ పేర్కొన్నారు. శుక్రవారం షోరూంలో డైమండ్ జ్యువెలరీ షోను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన వజ్రాల ఆభరణాలలో హస్తకళ, చక్కదనం ఆవిష్కరణల మరపురాని వేడుకకు హామీ ఇస్తుందని తెలిపారు. ప్రదర్శనలో విలాసవంతమైన వివాహ సెట్ల నుంచి ఆధునిక, దైనందిన మెరుపుల వరకు, ఆధునిక సౌందర్యంతో మిళితం చేసే డిజైన్లు ఉన్నాయని చెప్పారు. ప్రతి డిజైన్ ఒక ప్రత్యేకమైన సృష్టి, ఇది ప్రదర్శనలో పరిమిత సమయం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న జెఎసి నాయకులు

సమస్య పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం : జెఎసి

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను కడప జిల్లాలో కలపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని జెఎసి నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం కొనసాగాయి. నిరాహార దీక్షలో రేవల్ల బాలు, మునయ్య, మాడా వెంకటసుబ్బయ్య ,పత్తి కృష్ణ సామ్రాట్ సుబ్బారెడ్డి దీక్షలో కూర్చున్నారు వీరికి సంఘీభావంగా రాష్ట్ర మాజీ కల్లుగీత కార్మిక సంఘం డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, సీనియర్ తెలుగుదేశం నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం మామిళ్ళ ఈశ్వరయ్య మల్లికార్జున చాంద్ అజ్మత్‌బాషా పెద్ద సంఖ్యలో మండల తెలుగుదేశం నాయకులు, జెఎసి నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ ఈ నెల 22 వరకు వరకు జెఎసి నాయకులకు తమ మద్దతు ఉంటుందని చెప్పారు. తెలుగుదేశం సీనియ

కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న నాయకులు

ఘనంగా దుష్యంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి దుష్యంత్‌రెడ్డి 47వ జన్మదిన వేడుకలను వై.ఎస్. మనోహర్‌రెడ్డి నివాసం వద్ద వైసిపి నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భారీ కేకును మనోహర్‌రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్యాంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. అనంతరం వికలాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వర(ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కోటూరు చిన్నప్ప, వైసిపి లింగాల మండల కన్వీనర్ బాబురెడ్డి, రసూల్, 4వ వార్డు కౌన్సిలర్ కిషోర్, సుంకర రవికుమార్, బిసి సెల్ పులివెందుల నాయకుడు చెన్నూరు కార్తీక్, చంద్రమౌళి, రమణారెడ్డి, కనకా, అంజన్నప్ప, వాసు, సంపత్, ఖాదర్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో కంప చెట్లు తొలగింపు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక మదీనాపురంలో ఉన్న ముస్లిం శ్మశాన వాటికలో ఉన్న కంప చెట్లును జెసిబి సహయంతో తొలగించారు. కొద్ది రోజులుగా మదీనాపురం శ్మశాన వాటిలో కంప చెట్లు ఉండడంతో ముస్లిం మైనార్టీలకు చనిపోయిన వారి మృతదేహాలను పూడ్చేందుకు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వేంపల్లెకు చెందిన టిడిపి నేత మొడొండు గౌస్ బాబా సొంత నిధులతో పనులు చేపట్టారు. స్మశాన వాటికలో ఉన్న పెద్ద పెద్ద కంప చెట్లును జెసిబితో తొలగించారు. మృతదేహాలను పూడ్చుకొనేందుకు స్థలాన్ని చదును చేయించారు. కంప చెట్లును తొలగించడంతో పక్కిర్ పల్లె, మదీనాపురానికి చెందిన ముస్లిం మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పఠాన్ ఇస్మాయిల్, జిలాన్, పఠాన్, రంజాన్, షేక్ బాబా పాల్గొన్నారు.

బ్రౌన్ దొరకు నివాళులర్పిస్తున్న నాయకులు

బ్రౌన్ దొర తెలుగు భాషోద్ధారకుడు : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ఆంగ్లేయుడైన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు భాషోద్ధారకుడని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిపి బ్రౌన్ 141వ వర్ధంతిని పురస్కరించుకొని వేంపల్లెలోని కాంగ్రెస్ కార్యాలయంలో బ్రౌన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్ అన్నారు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. సిపి బ్రౌన్ తెలుగు సూరీడు కాగా తెలుగు వారైన జగన్, చంద్రబాబు తెలుగు భాష విధ్వంసకులు కావడం దురదృష్టకరమని చెప్పారు. ఒక ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ ఈస్టిండియా కంపెనీ తరపున భారతదేశానికి రావడంతో పాటు కడపలో ఇంటిని నిర్మించారని చెప్పారు. వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసినట్లు తెలిపారు. ఇంగ్లాండుకు పోయి లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు ప్రొఫెసర్‌గా పని చేశారని చెప్పారు. దురదృష్టవశాత్తు ఆంధ్రప్రదేశ్‌లో అటు జగన్ పాలనలో, ఇటు చంద్రబాబు పాలనలో తెలుగు భాష పరిస్థితి నానాటికి క్షీణిస్తూ ఉండడం శోచనీయం అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ , కాంగ్రెస్ నాయకులు బండారు వెంకటేశ, బద్రీనాథ్ ,రాఘవయ్య, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ పాల్గొన్నారు.

పిఆర్‌కు గజమాలతో సన్మానం

ప్రజాశక్తి - జమ్మలమడుగు : వైసిపి జమ్మలమడుగు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి 65వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం గజమాలతో ఆహ్వానం పలికి వంద కిలోల కేకును రామసుబ్బారెడ్డితో కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సాయిరాం థియేటర్ వద్ద ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుంచి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు అందరూ వచ్చి ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గిరిధర్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గజ్జల లక్ష్మమయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముల్లా జానీ, చిన్నకొమెర్ల జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, నవాబుపేట రవీంద్రారెడ్డి, అన్నపురెడ్డి రాణి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మన లక్ష్యం

ప్రజాశక్తి-లింగాల : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుపే మన ధ్యేయంగా కృషి చేయాలని వైసిపి మండల కన్వీనర్ బాబురెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జడలయ్య మట్టంలో లింగాలలోని వైసిపి నూతన గ్రామ కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ అభ్యర్థులను గెలిపించేలా బలోపేతం చేయాలని ఆయన చెప్పారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని , ఇందుకు సైనికుల్లా పని చేయాలని అన్నారు అనంతరం ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.. కార్యక్రమంలో యూత్ కన్వీనర్ మనోహర రెడ్డి , మాజీ సోసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

ప్రజాశక్తి జమ్మలమడుగు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి అధికారులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు డబుల్ ఇంజన్ సర్కార్ దూసుకుపోతుందని తెలిపారు.

లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి - వేంపల్లె

ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్‌ఐటిలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఏజెంట్, ఎఐ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డెవలప్‌మెంట్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ట్రిపుల్ ఐటి ఉన్నత విద్య, పోటీ పరీక్షల విభాగపు అధికారి డాక్టర్ డి కోనప్ప, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదుకు చెందిన హిట్లూప్ కంపెనీతో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ ఐటి పరీక్షల విభాగపు అధికారి డాక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఎఐ రాకతోనే ప్రపంచం మారిపోతుందని అనుకుంటుంటే ఇప్పుడు దాన్ని తలదన్నే టెక్నాలజీలు వస్తున్నట్లు డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. ఏజెంటిక్ ఎఐ కూడా మనం వాడే ఎఐ టూల్స్ వంటిది కాదని అంతకు మించిందని చెప్పారు. అనంతరం హైదరాబాదుకు చెందిన హిట్లూప్ కంపెనీ నిపుణులు హర్షిత్ రాజాం, సతీష్ కోలాలులూ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థలలో, పరిశ్రమలలో ఎఐ అసిస్టెంట్లు, ప్రాథమిక టూస్క్ ఎగ్జిక్యూషన్‌కు సంబంధిత సాంకేతికతలు, స్వయం ప్రతిపత్తి చర్య లాంటివి ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగపు అధికారి డాక్టర్ రత్నకుమారి, సహాయ ఆచార్యులు సునీత, ఉద్యోగ అవకాశాలు కల్పన అధికారి సుందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఐ టెక్నాలజీపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సతీష్

పోలేరమ్మ హుండీ

నిందితులను తేల్చడంలో జాప్యం ఎందుకు?

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్

మాట్లాడుతున్న జి.శివకుమార్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం పోలేరమ్మగుడి హుండీ దొంగతనం విషయంలో దోషులను తేల్చడానికి జాప్యం ఎందుకని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ ప్రశ్నించారు. శుక్రవారం బ్రహ్మంగారిమఠం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్‌తో కలిసి వారు మాట్లాడుతూ నవంబర్ 11న పోలేరమ్మ హుండీ లెక్కింపు కోసం సిల్ ఓపెన్ చేసిన సమయంలో అప్పటికే తెరిచిన తాళం వీడియోల రూపంలో బహిర్గతమైందని, దీనికి సంబంధించిన దోషులు ఎవరన్నది నెలరోజులైనా తేల్చకపోవడం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దేవస్థానం మేనేజర్ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని విమర్శించారు. ఈ ఏడాది కాలంలో ఇంతకు ముందు హుండీ దొంగతనం జరిగిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఏడాదిలో రెండు సార్లు హుండి చోరీకి గురైందని పేర్కొన్నారు. ఇంత జరిగినా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్పందించకపోవడం చూస్తుంటే దేవస్థాన పరిధిలోని ఇతర ఆదాయ వనరుల్లో కూడా పెద్ద మొత్తంలో చేతులు మారుతున్నాయని వాటిల్లో అధికారుల, సిబ్బంది పాత్ర ఉందని తేటతెల్లమవుతుందని వారన్నారు. దేవస్థానం పరిధిలోని అనేక విషయాల్లో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. త్వరగా పోలేరమ్మ హుండీ నిందితులను పట్టుకోవాలని లేకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలను రూపొందించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, హరి, అరవింద్, ప్రదీప్ పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి : సిఐ

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో తోడ్పాటు ఇస్తాయని అర్బన్ సిఐ రమణారెడ్డి తెలిపారు. మై భారత్, అమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీలో 12 జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ పాల్గొని వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆనందం కోసం క్రీడలు ఎంత ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో కరుణగిరి జట్టు, ద్వితీయ స్థానంలో బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల నిలిచాయి. విజేత జట్లకు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, మెడల్స్ సర్టిఫికెట్స్ మేధా డిఫెన్స్ అకాడమీ కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నిర్వహకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రమణారెడ్డి

క్రికెట్ ఆడుతున్న ఉపాధ్యాయులు

ఉల్లాసంగా డివిజనల్ లెవెల్ టీచర్ గేమ్స్

ప్రజాశక్తి - చాపాడు : మండలంలోని పల్లవోలు ప్రాంగణంలోని క్రీడా మైదానంలో జమ్మలమడుగు డివిజనల్ లెవెల్ పోటీలు 2వ రోజు ఉల్లాసంగా నిర్వహించారు. మైలవరం, ప్రొద్దుటూరు మండలాల మధ్య నిర్వహించిన మ్యాచ్‌లో మైలవరం మండలం విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. నగేష్ 41 పరుగులు సాధించి విజయంలో కీలక పాత్ర పోషించాడు. రెండవ మ్యాచ్ ముద్దనూరు, దువ్వూరు మండలాల మధ్య నిర్వహించగా దువ్వూరు మండలం విజయం సాధించింది. దువ్వూరు తరపున సురేంద్ర 46 పరుగులు సాధించి విజయంలో కీలక పాత్ర వహించాడు. మూడవ క్రికెట్ మ్యాచ్ చాపాడు, పెద్దముడియం మండలాల మధ్య జరుగుతుంది. డివిజన్ అధికారులు పోటీలను పర్యవేక్షిస్తున్నారు.

స్క్రబ్ టైఫస్ నివారణకు చర్యలు తీసుకోవాలి

- వైసిపి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.నాగార్జున రెడ్డి

వ్యాధి గురించి వివరిస్తున్న డాక్టర్ నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి - కడప

స్క్రబ్ టైఫస్ ఇన్ఫెక్షన్ ప్రబలకుండా రాష్ట్ర ప్రభుత్వం, వైద్యాధికారులు తక్షణం తగు చర్యలు చేపట్టాలని వైసిపి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్. నాగార్జునరెడ్డి కోరారు. శుక్రవారం వైసిపి కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజులుగా మన రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ అన్న కీటక జ్వరం వ్యాప్తి చెందుతుందన్నారు. రోజు రోజుకూ కేసుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. 2019 - 2021 వరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ మహమ్మారిని దేశంలోనే దిగ్విజయంగా ఎదుర్కొన్న ముఖ్యమంత్రులలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసే విధంగా ఆ మహమ్మారిని ఎదుర్కొన్నామని చెప్పారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియాకు సంబంధించిన ఇన్ఫెక్షన్, ఇది చిగర్ మైట్ అనే ఒక నల్లని పోలిన కీటకం ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. కుట్టిన వెంటనే రక్తంలో స్ప్రెడ్ అయి జబ్బు వ్యాప్తిని పెంచుతుందన్నారు. చలితో కూడిన జ్వరం రావడం, విపరీతమైన ఒళ్ళు నొప్పులు, తలనొప్పి తో మొదలవడం ఈ జబ్బు లక్షణాలు అన్నారు. ఈ జబ్బు లక్షణాలు ఉన్నవారు వెంటనే చికిత్స తీసుకోవాలన్నారు. లేకపోతే అవయవాలన్నిటిని దెబ్బతీస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నోడల్ ఆఫీసర్లు ఏర్పాటు చేసి, టెస్టింగ్‌కు సంబంధించి కిట్లు అన్ని ఆసుపత్రులకు అందజేయాలన్నారు. మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి ప్రజలను చైతన్యపరిచి వారిలో అవగాహన పెంచాలన్నారు. విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్‌టియు నగర అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్

'బజాజ్ షోరూం'పై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో ఉన్న స్వాతి మోటార్స్ బజాజ్ షోరూం యాజమాన్యంపై అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పట్టణంలోని స్వాతి మోటార్స్ బజాజ్ మోటార్ వెహికల్ షోరూం యాజమాన్యం ప్రజలను, కస్టమర్లను తమ షోరూంలో బైక్ కొనడానికి వస్తే పాత బైక్ ఇచ్చి ఎక్చేంజ్ చేసుకున్నవారికి పాత వాహనం రిజిస్ట్రేషన్ మార్పించకుండా అమ్ముతూ కస్టమర్లను మోసం చేస్తున్నారన్నారు. కస్టమర్ పాత వాహనం అమ్మిన తర్వాత ముందు ఓనర్‌ను మార్చి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి కానీ, అవేవీ చూపించకుండా కస్టమర్లకు తెలియకుండా లేటు చేస్తున్నారన్నారు. ఈ విషయంపై షోరూం యాజమాన్యానికి పెద్దముడియం మండలానికి చెందిన బాధితుడు లీగల్ నోటీసులు కూడా షోరూం యజమాన్యానికి ఇచ్చారన్నారు. నిర్లక్ష్యంగా సమాధానాలు చెబుతున్నారని బాధితులు తెలుపుతున్నారన్నారు. ఏదైనా తప్పు జరిగితే రిజిస్ట్రేషన్ పేరు మీద ఉన్న వ్యక్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కస్టమర్ల పదే పదే ఫోన్ చేస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే స్వాతి మోటార్స్ బజాజ్ షోరూం యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, పట్టణ నాయకులు కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

తానా పూర్వ అధ్యక్షులు ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె

అమెరికాకు చెందిన తానా పూర్వ అధ్యక్షులు, ప్రస్తుతం తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్‌ను పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి శనివారం సన్మానించారు. స్థానిక తులసిరెడ్డి నివాస గృహానికి డాక్టర్ తోటకూర ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు భాషాభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రేడియో కడప స్టేషన్ డైరెక్టర్ చుండూరు మహేష్, జానమద్ది సాహితీపీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, నామా వినయ్ పాల్గొన్నారు.

రేపు వివేకానంద ఫౌండేషన్15వ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కాశినాయన

15 ఏళ్లుగా సమాజ హితమే తమ అభిమతంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వివేకానంద ఫౌండేషన్ సంస్థ 15వ వార్షికోత్సవాన్ని ఆదివారం మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నిర్విరామంగా నిస్వార్థంగా దాతల సహాయ సహకారాలతో 15 ఏళ్లుగా చేస్తున్న సేవలపై ప్రత్యేకమైన వీడియోను, సేవామృతం అనే పుస్తకాన్ని విడుదల చేయనున్నామన్నారు. సేవాశ్రమంలో గ్రంథాలయాన్ని ప్రారంభించడం, ప్రతిభ గల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం, మానవతావాదులను సత్కరించడం, పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకలకు వివిధ జిల్లాల నుంచి ప్రముఖులు, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలి

ప్రజాశక్తి - వేంపల్లె

విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగితే ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని ఎంఇఒ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో ఉన్న సంసిద్ సతీష్ రెడ్డి పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవాన్ని ఎంఇఒ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు. చదువుతో పాటు క్రీడాల్లో కూడ ప్రతి విద్యార్థి రాణించాలని కోరారు. బాగా చదవి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం కథలు, ఆన్ లైన్ క్విజ్ పోటీలను నిర్వహించారు. అందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంఇఒ-2 స్టాలిన్ ఐజాక్ బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పరిమళాదేవి, కవి డ్యాన్స్ అకాడమీ కరస్పాండెంట్ ప్రసాద్, లతా, సారికా, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITKONAL JUNIORCIVIL JUDGE COURT, KADAPA

O.S.No. 43/2025

State Bank of India,
Rept. by its Chief Manager,
7 Roads, Main Branch, Kadapa
.. **Plaintiff**

V/s.

Shaik Munavar Hussain, S/o. Shai H ussain Basha, Resident of D.No. 37/1009-6-7 Upstairs Nehru Nagar,
Chinna Chowk, Kadapa City, Y.S.R. District. **... Defendant**

NOTICE

The above referred the plaintiff bank has filed suit for recovery in O.S. No. 43/2025, in the above court and same is posted for your appearance on 30.12.2024, at 10.30 A.M. if you're not appear before the Hon'ble Court, the Hon'ble court will take appropriate steps agains you.

//By Order of the Court//
SRI G. VENKATESWARA REDDY
Advocate, Kadapa.

మహారాజశ్రీ గౌరవనీయులైన స్పెషల్ మేజిస్ట్రేట్. నంద్యాల వారి కోర్టులో

C.C.No 2083/2022

అంగజాల నాగార్జున. ...ఫిర్యాదుదారు

-V/S-

N. సుబ్రహ్మణ్యం తండ్రి N.వెంకటయ్య వయసు 31 సం. హిందూ, వర్కింగ్ యాజ్ గ్రేడ్ -II టెక్నికల్, ఇన్ రైల్వే డిపార్ట్‌మెంట్, నందలూరు రైల్వే స్టేషన్, కడప జిల్లా. H.No.1- 109 ఈగుపేట గ్రామం, గుండ్లూరు మండలం, రాజంపేట తాలూకా కడప జిల్లా. ...ముద్దాయి

ముద్దాయి కు సమన్లు

పై ఫిర్యాదునందు ఫిర్యాదుదారు, ముద్దాయి అయిన మీ పై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసి ఉండి. పై ఫిర్యాదులో ముద్దాయి అయిన మీకు కోర్టు ద్వారా మరియు పోస్టే ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినను మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తేది: 26-12-2025 న ఉదయం 10.30 గంటలకు హాజరై కుదున గాని వకీలు ద్వారా గాని మీ అక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించుదురని తెలియచేయడమయినది.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ: 26-12-2025

ఇట్లు
D. **ప్రతాప్ రెడ్డి.**
B.**ఐవి. మధుసూదన్**
ఫిర్యాదుదారు పరం అడ్వకేట్స్,
నంద్యాల.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

I.A. No.1037/22
O.S.No. 586 /2022

వల్లంకొండు రాజ్యలక్ష్మి **... పిటిషనరు/ వాది**

Vs.

కె.సి.వి. సుబ్బయ్య చనిపోయినందున వారసులు
1. కె. రమాదేవి భర్త కె.సి.వి. సుబ్బయ్య
2. కె.వి. సుమంత్ తండ్రి కె.సి.వి. సుబ్బయ్య
3. కె.వి. సుజిత్ తండ్రి కె.సి.వి సుబ్బయ్య, అందరు డోర్ నెం. 8/559, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు. **...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు**

నోటీసు

పిటిషనరు పై రెస్పాండెంట్లు 1 to 3 మీద కొత్తూరు చిన్న వెంకట సుబ్బయ్య ఆస్తులకు సంబంధించి పిటిషను దాఖలు చేసివున్నారు. అట్టి పిటిషన్ **16.12.2025**వ తేదీన పై పేర్కొన్న రెస్పాండెంట్లు 1 to 3 హాజరు కొరకు పై కోర్టు నందు వాయిదా ఉన్నది. 1 to 3 రెస్పాండెంట్లు **16.12.2025** ఉదయం 10.30 గం॥లకు వాయిదా ఉన్నది. సదరు 1 to 3 ప్రతివాదులు ఆ రోజు హాజరు కావలయును. లేనంతట వారి పరోక్షములో పిటిషను విచారణ జరుపబడును.

//కోర్టువారి ఉత్తర్వు మేరకు//
ఎం. శరశ్చంద్రారెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

O.S.No. 586 /2022

వల్లంకొండు రాజ్యలక్ష్మి
... వాది

Vs.

కె.సి.వి. సుబ్బయ్య చనిపోయినందున వారసులు
1. కె. రమాదేవి భర్త కె.సి.వి. సుబ్బయ్య
2. కె.వి. సుమంత్ తండ్రి కె.సి.వి. సుబ్బయ్య
3. కె.వి. సుజిత్ తండ్రి కె.సి.వి సుబ్బయ్య, అందరు డోర్ నెం. 8/559, గిడ్డంగివీధి, ప్రొద్దుటూరు.
... ప్రతివాదులు

నోటీసు

వాది పై పేర్కొన్న కొత్తూరు చిన్న వెంకట సుబ్బయ్య వారసులు 1 to 3 ప్రతివాదులు మీద దావా దాఖలు చేసి ఉన్నారు. అట్టి దావా నందు 1 to 3 ప్రతివాదులు హాజరు నిమిత్తం పై కోర్టు నందు **16.12.2025** ఉదయం 10.30 గం॥లకు వాయిదా ఉన్నది. సదరు 1 to 3 ప్రతివాదులు ఆ రోజు హాజరు కావలయును. లేదా వకీలు ద్వారా హాజరు కావలయును. లేనంతట మీ పరోక్షములో దావా తీర్మానించబడును.

//కోర్టువారి ఉత్తర్వు మేరకు//
ఎం. శరశ్చంద్రారెడ్డి
అడ్వకేట్,
ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PRODDATUR

E.P.No. 21/2024
in
O.S.No. 479/2017

Jonnalagadla Nagaraju, aged bout 55 Years, son of Mallaiah Chetty, Business, residing at D.No. 17/80, Gowrammakatta veedi, Proddatur town, Kadapa District. **...Petitioner/Dhr**

Vs

Vempalli Mugennagari Ramasubbareddy, aged about 50 years, Son of Bala Venkata Subbareddy, Owner of Lakshmi Travels, Proddatur, residing at D.No. 4/97, opp, MLA Raghuramireddy House, Nehru Road, Praddatur town, Kadap